రైతు నోట్లో మట్టి గొట్టారు

- పాలించే అర్హత రేవంత్‌రెడ్డికి లేదు
- బీఆర్ఎస్ నాయకుల నిరసన

వనపర్తి టౌన్, జనవరి 6 : రాష్ట్ర ప్రభుత్వం రైతు కూలీలకు రైతు భరోసా ఎకరాకు రూ.15వేలు చెల్లించాలని వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామంలో ఆదివారం రైతులు, కూలీలు పొలాల్లోనే నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా అధ్య క్షుడు గట్టుయాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షుడు రమేశ్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వరంగల్ డిక్ల రేషన్‌లో హామీలు ఇచ్చి గుంపుగుట్టుగా ఓట్లు వేయించుకొని మా నోటిలో మట్టి గొట్టారని రైతులు, కూలీలు ఆవేదన వ్యక్తం చేశారని చెప్పారు. అనంతరం పెద్దగూడెం చౌరస్తాలో వనపర్తి డిక్లరేషన్ పత్రాలను భోగి మంటల్లో వేసి కాల్చి నిరసన వ్యక్తం చేశారు. అధికారం కోసం 6 గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చి ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. రుణమాఫీకి రూ.40వేల కోట్లు అవసరమని ప్రకటించి రూ.28వేల కోట్ల అమోదం తెలిపి రూ.17వేల కోట్లు ఇచ్చి అరకోర మాఫీ చేసిందని విమర్శించారు. రైతు భరోసా ప్రతి ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని చెప్పి రూ.12వేలు ఇస్తామని ప్రకటించారని లేని పోని కొర్రీలు పెడుతున్నారని తీవ్రంగా విమర్శించారు. కౌలు రైతు, కూలీలకు రూ.12వే లు ఇస్తామన్నా దాని ఊసేలేదని అన్నారు. రైతులకు రుణమాఫీ చెల్లించకపోతే రైతులతో కలిసి పోరాడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కురుమూర్తి యాదవ్, మార్క్‌ఫెయిడ్ డైరెక్టర్ విజయ్‌కుమార్, అశోక్, పరం జ్యోతి, రఘువర్ధన్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, మాధవరెడ్డి, నర్సింహ, సుదర్శన్‌రెడ్డి, రాము, బండారు కృష్ణ, నాగన్న, రహీం, ప్రేమ్‌నాథ్, ప్రేమ్‌కుమార్, అరిఫ్, అశోక్ కుమార్, సుజాత, వెంకటయ్య, రామస్వామి ఉన్నారు.

రైతులను మోసం చేయొద్దు

గద్వాలటౌన్, జనవరి 6 : రైతులను మోసం చేస్తుండ్రు...ఇచ్చిన హామీలను నెరవర్చలేని సీఎం రేవంత్‌రెడ్డికి రాష్ట్రాన్ని పాలించే అర్హత లేదని బీఆర్ఎస్ నాయకులు బాసు హన్మంతునాయుడు ఆరోపించారు. రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫల మైందంటూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని పాతబస్టాండ్‌లో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట తప్పిన ప్రభుత్వంగా రికార్డుల్లోకి ఎక్కనుందని ఎద్దేవా చేశారు. రైతులకు ఇచ్చిన హామీని అమలు చేయకుండా మాట మారుస్తూ రైతులకు ప్రభుత్వం తీరని ద్రోహం చేస్తుందని మండిపడ్డారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మోనేశ్, రాజు, తిరుమలేశ్, కృష్ణారెడ్డి, వీరేశ్‌గౌడ్, రాము, శేఖర్‌నా యుడు పాల్గొన్నారు.

రైతుకోసం రోడెక్కిన బీఆర్ఎస్ నాయకులు

ధరూరు, జనవరి 6 : అక్రమ వసూళ్లకు పాల్పడి కోటీశ్వరుడైన రేవంత్ రైతులకు అన్యాయం ఊరుకునేది లేదని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బాసు హన్మంతునాయుడు హెచ్చరించారు. రైతు భరోసాపై సీఎం రేవంత్‌రెడ్డి మాట మార్చడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మండల కేంద్రంలోని వైఎస్సార్ చౌరస్తాలో ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు వెంకటేశ్ నాయుడు, అబ్రహం, రంగన్న, మోనేశ్ మారోజ్, ముని మౌర్య, పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ధర్నా

మల్దకల్, జనవరి 6 : కాంగ్రెస్ ప్రభుత్వం కర్షకులను మోసం చేయాలని కంకణం కట్టుకుందని బీఆర్ఎస్ మండల నాయకులు శేఖర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను తగ్గించడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు రూ.15వేలు ఇస్తామని దొంగ హామీలతో గద్దెనెక్కి నేడు రైతు నోట్లో మట్టి కొడుతూ రూ.12వేలు ఇస్తామంటున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తిరుమలేశ్ నాయుడు, మధుగౌడ్, గార్లపాడు సర్పంచ్ పరశురాముడు, కుర్వ సుధాకర్, కుర్వ కిష్టన్న, కేశన్న, జనార్దన్, కార్యకర్తలు , రైతులు పాల్గొన్నారు.

అప్పుడేమో రూ.15వేలు..ఇప్పుడేమో రూ.12వేలు

గట్టు, జనవరి 6 : ఓట్ల కోసం ఎన్నికలప్పుడేమో ఎకరాకు రూ.15వేలు, ఇప్పుడేమో ఎకరాకు రూ.12వేల ప్రకటన..ఇదెక్కడి చోద్యమంటూ రైతు భరోసాపై బీఆర్ఎస్ శ్రేణులు సోమవారం భగ్గుమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిరసనగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు బీఆర్ఎస్ శ్రేణులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టాయి. ఇందులో భాగంగా స్థానిక బస్టాండ్ ఆవరణలో పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరసనను చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు రోడ్డుపై బైఠాయించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది గడుస్తున్నా ఒక్కసారి కూడా రైతు భరోసా ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అంగడి బస్వరాజు, జయసింహారెడ్డి, సామేల్, వెంకటేశ్, తిమ్మప్ప గౌడ్ రామునాయుడు, వీరేశ్, నాగరాజు, గోపాల్, భాస్కర్, కృష్ణ, నాయుడు, రవి పాల్గొన్నారు.

అబద్ధపు హామీలతో..కాలం వెళ్లదీస్తున్న సర్కార్

గోపాల్‌పేట, జనవరి 6 : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ఎన్నికల్లో అమలు కాని అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయలేక పూటకో మాట మార్చుతూ రేవంత్ సర్కార్ కాలం వెళ్ల దీస్తుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొల్లెద్దుల బాల్‌రాజు, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు అడ్డాకుల తిరుపతి యాదవ్ అన్నారు. రైతు భరోసా ఎకరాకు రూ.15వేలు ఇస్తామని మ్యానిఫెస్టోలో ప్రకటించి, రూ.12వేలకు కుదించడంపై రేవంత్ సర్కార్‌పై మండి పడుతూ..సోమవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి పార్టీ నాయకులు, రైతులు రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ హర్యానాయక్, మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, మాజీ సర్పంచులు శ్రీనివాసులు, వెంకటయ్య, రైతు బంధు సమితి గ్రామ అధ్యక్షులు మణ్యెం నాయక్, కృష్ణారావు, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రాజేశ్‌గౌడ్, నాయకులు మతీన్, శ్రీనివాస్‌రెడ్డి, యాది, కాశీనాథ్, ఓంకార్, రాజు, రవి, నాగరాజు, శివ, రాములు, మన్సూర్, రాంబాబు, గోపాల్ పాల్గొన్నారు.

అయిజ పట్టణంలో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్, బీఆర్ఎస్వీ శ్రేణులు, రైతులు

గోపాల్‌పేటలో నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, రైతులు

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

మాట మార్చిన కాంగ్రెస్

పెబ్బేరు, జనవరి 6 : రైతు భరోసా పథకంపై కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పచ్చి దగా చేసిందని పెబ్బేరు బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. పథకంపై ప్రభుత్వ ప్రకటనకు నిరసనగా సోమవారం వారు స్థానిక సుభాష్ చౌరస్తాలో ధర్నా చేసి, సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దిలీప్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ, వైస్ చైర్మన్ కర్రెస్వామి మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాములు, నాయకులు వెంకటేశ్, రాజశేఖర్, విశ్వరూపం, ఎల్లారెడ్డి, శంకర్‌నాయుడు, మధు, యాదగిరి, గోవిందునాయుడు, రమేశ్, పరమేశ్, గోవిందు, వెంకటయ్య, వేణు పాల్గొన్నారు.

రైతు భరోసాపై దగా

వీపనగండ్ల, జనవరి 6 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో రైతు భరోసాకు రూ.15వేలు ప్రకటించి..నేడు రూ.12వేలు మాత్రమే ఇస్తామంటూ..అన్నదాతలను మోసం చేస్తున్న రేవంత్ సర్కార్‌కు ప్రజలు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సత్యనారాయణగౌడ్ అన్నారు. మండలకేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో బీఆర్ఎస్ మండల స్థాయి శ్రేణులు సోమవారం నిరసన చేపట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు చాపల సాయిబాబా, ముంత శివ, వేణుమాధవ్ రెడ్డి, మౌలాలీ, సాయిరాం పాల్గొన్నారు.

రైతుల కడుపు కొట్టొద్దు

కొత్తకోట, జనవరి 6: కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీల భరోసా ఇప్పటికీ నెరవేర్చలేదని కొత్త కోట బీఆర్ఎస్ నాయకులు సోమవారం వ్యవసాయ శాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రైతన్నలను ఆదుకుంటామని హామీ ఇచ్చి ఇప్పుడు ఇచ్చిన హామీని పుడిచి పెట్టె ప్రయత్నం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుంత మౌనిక, మల్లేశ్, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, సీడీసీ మాజీ చైర్మన్ చెన్న కేశవరెడ్డి, అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, కౌన్సిలర్లు నాగన్న, అయ్యన్న, రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, లక్ష్మీకాంతరెడ్డి, బాబురెడ్డి, జిల్లా నాయకులు శ్రీనివాస్, మున్సిపల్ కోఆప్షన్ వసీంఖాన్, పట్టణ కార్యదర్శి వికాస్, మహేశ్, యూత్ అధ్యక్షులు పసువుల నెహ్రూ, రవీందర్‌రెడ్డి, రాజు, కటిక శ్రీను, నాగబాబు, యూత్ నాయకులు వినోద్ సాగర్, కిరణ్, నాగేశ్వర్‌రెడ్డి కొత్త కోట మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రైతుల తరుపున వినతి పత్రం అందజేశారు.

పోరాటం ఆగదు

పెద్దమందడి, జనవరి 6 : సమగ్ర రుణమాఫీ, రైతు భరోసా రూ.15వేలు ఇచ్చేవరకు పోరాటం చేస్తామని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. మండలకేంద్రంలో రైతు భరోసా, సమగ్ర రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ నాయకులు, రైతులు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. నిరసన కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి, మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు విట్ట శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేణుయాదవ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

భరోసా పేరుతో మోసం

రేవల్లి, జనవరి 6 : రైతులను భరోసా పేరిట మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రఘురామారావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సోమవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమంలో చేపట్టారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సేనాపతి, శివరాంరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఖాజా, కార్యకర్తలు కాళ్ల కుర్మయ్య, రమేశ్, సునీల్, బీరం కష్ణయ్య, నిరంజన్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు తీరని ద్రోహం చేస్తున్న సీఎం

అయిజ, జనవరి 6 : తెలంగాణలో రైతు సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ హయంలో సంక్షేమ పథకాలను అమలు చేసి రైతుబంధుగా నిలిస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలకు కోత పెడుతూ రైతులకు తీరని ద్రోహం తల పెడుతున్నారని బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య మండిపడ్డారు. కాంగ్రెస్ అంటేనే దగా, మోసం, నయవంచన అని మరోసారి రుజువైందని ధ్వజమెత్తారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు సోమవారం అయిజ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కుర్వ పల్లయ్య మాట్లాడుతూ పంట పెట్టుబడి కింద రూ.15వేలుప వెంటనే విడుదల చేయాలన్నారు.

ప్రజాక్షేత్రంలో పరాభవం తప్పదు..

ఎన్నికల వేళ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలకు కోతలు పెడితే ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి పరాభవం తప్పదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నాగర్‌దొడ్డి వెంకట్రాములు అన్నారు. రైతు భరోసాను కుదించకుండా రైతులకు పంట పెట్టుబడిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్, బీఆర్ఎస్వీ శ్రేణులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంతపూచికత్తుపై విడుదల చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు మత్తాలి, నాయకులు వెంకటేశ్, రంగస్వామి, సలీం, రవి, మాధవ్, రైతులు సైమన్, షడ్రిక్, శివ పాల్గొన్నారు.

మల్దకల్ చౌరస్తాలో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గట్టు బస్టాండ్ ఆవరణలో నిరసన తెలియచేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

పెబ్బేరులో నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రేవల్లిలో నిరసన తెలుపుతున్న నాయకులు

పెద్దమందడిలో నిరసన చేపడుతున్న బీఆర్ఎస్ నాయకులు, రైతులు

సబ్‌స్టేషన్లు మంజూరు చేయాలి

ట్రాన్స్‌కో డైరెక్టర్ జగత్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే విజయుడు

- ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్ చౌరస్తా, జనవరి 6 : అలంపూర్ నియోజకవర్గంలో నూతన 33 కేవీ, 11 కేవీ సబ్‌స్టేషన్లను మంజూరు చేయాలని, విద్యుత్ శాఖలో అవసరమైన విద్యుత్ పరికరాలను పంపిణీ చేయాలని ఆ శాఖ సీఎండీ ముషారఫ్ అలీని సోమవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే విజయుడు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో రైతులు లోవోల్టేజ్ సమస్యతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు నియోజవకర్గంలో విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణాలను మంజూరు చేయాలని విద్యుత్‌శాఖ సీఎండీకి ఎమ్మెల్యే విన్నవించారు. దీంతో ఆయన స్పందించి నియోజకవర్గానికి అవసరమైన సబ్‌స్టేషన్లు, విద్యుత్ పరికరాలను మంజూరు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పరమేశ్వర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

వోల్టేజ్ సమస్య తీర్చాలి

నియోజకవర్గంలో వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలని సోమవారం హైదరాబాద్‌లోని ట్రాన్స్ కో డైరెక్టర్ జగత్‌రెడ్డికి ఎమ్మెల్యే విజయుడు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు లోవోల్టేజ్ నివారించేందుకు ఎర్రవల్లి మండల కేంద్రంలో 132/33 కేవీ నూతన సబ్‌స్టేషన్లను మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పరమేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అశోక్, నరేందర్‌రెడ్డి, మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలి

అలంపూర్ చౌరస్తా, జనవరి 6 : అలంపూర్ నియోజకవర్గంలో ప్రతి గ్రామం అభివృద్ధి దిశగా నడవాలని ఎమ్మెల్యే విజయుడు అన్నారు. సోమవారం బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అలంపూర్ నియోజకవర్గంలో ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలని, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తామన్నారు. అనంతరం అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ మండలం యాపదిన్నె గ్రామానికి చెందిన బజారికి రూ.57వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో గజేందర్‌రెడ్డి, రఘురెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి, రంగారెడ్డి, మాజీ సర్పంచ్ మద్దిలేటి, రాజు, మురళీకృష్ణ, పాపన్న, శివ, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం నిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలి

- కలెక్టర్ సంతోష్

గద్వాల, జనవరి 6 : సకాలంలో డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణ పనులు పూర్తిచేయాలని కలెక్టర్ సంతోష్ అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు.సోమవారం దౌదర్‌పల్లి సమీపంలో నిర్మిస్తున్న రెండు పడకల గదుల ఇండ్లను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోన్‌పాడ్ గ్రామ సమీపంలో నిర్మించిన ఇండ్లను పరిశీలించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, తాసీల్దార్ మల్లికార్జున, మున్సిపల్ కమిషనర్ దశరథం, విద్యుత్‌శాఖ అధికారి లక్ష్మీనాయక్, పంచాయతీ రాజ్ అధికారి రాంచందర్, ఇరిగేషన్ అధికారి శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

త్వరితగతిన సమస్యల పరిష్కారం

గద్వాల టౌన్, జనవరి 6 : ప్రజావాణికి వచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తున్నామని కలెక్టర్ బీఎం సంతోష్ అన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 47 మంది సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావులతో పాటు అధికారులు పాల్గొన్నారు.

పోస్టర్ విడుదల

గద్వాల అర్బన్,జనవరి 6 : జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు-2025లో భాగంగా అందుకు సంబంధించిన కరపత్రాలు, స్టిక్కర్స్‌లను సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ సంతోష్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్‌ని పాటిద్దాం-రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం అనే నినాదంతో ప్రస్తుత రహదారి భద్రతా మాసోత్సవం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి డీటీవో కృష్ణారెడ్డి, ఎంవీఐ రాములు నాయక్, కార్యాలయ అధికారి రమేశ్‌బాబు తదితరులు ఉన్నారు.

ఓఎస్డీ పేరుతో ఘరానామోసం

- ఉద్యోగుల పేరుతో పలువురికి కుచ్చుటోపీ
- నకిలీ కార్డు, రివాల్వర్‌లతో బెదిరింపులు

గద్వాల అర్బన్, జనవరి 6 : నేను సెక్రటేరియట్‌లో ఓఎస్డీగా పని చేస్తున్నంటూ.. పలువురితో పరిచయాలు పెంచుకొని ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి డబ్బులు తీసుకొని ముఖం చాటేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రాష్ట్ర వినియోగదారుల సంస్థ మాజీ చైర్మన్ గట్టు తిమ్మప్ప కథనం మేరకు.. గత నెల 27వ తేదీన శంకర్ గౌడ్ అనే వ్యక్తి ఉద్యోగం ఇప్పిస్తానని మీ దగ్గర పనిచేసే ఓ వ్యక్తి నా దగ్గర డబ్బులు తీసుకున్నట్లు తన దృష్టికి తెచ్చాడన్నారు. హైదరాబాద్‌లోని మణికొండ ప్రాంతానికి చెందిన మర్ల పట్టాభిరాం శ్రీధర్ అనే వ్యక్తి ఓఎస్డీగా పనిచేస్తున్నా.. ఉద్యోగాలు ఇప్పిస్తానని సామాన్యులకు మాయమాటలు చెప్పి నగదు తీసుకున్నట్లు చెప్పారు. ఈ విషయంపై ఆరా తీయగా శ్రీధర్ అనే వ్యక్తి నకిలీ అని గుర్తించారు. ఈ వ్యక్తి ప్రభుత్వ లోగోలతో పాటు రాజకీయ నాయకులు, ప్రభుత్వ అధికారుల సంతకాలను ఫోర్జరీలు చేస్తున్నట్లు తెలిసింది. అంతే కాకుండా నకిలీ కార్డులతో ప్రభుత్వ, ప్రైవేట్ హోటళ్లలో అసాంఘిక కార్యక్రమాలకు వినియోగిస్తున్నట్లు కూడా సమాచారం. అదే విధంగా నా సంతకంతో ఫోర్జరీ చేశాడని ఆరోపించారు. నకిలీకార్డులు, రివాల్వర్ చూయించి సామాన్యులను బెదిరింపులకు గురి చేసినట్లు కూడా వెల్లడించారు. మోసాలకు పాల్పడుతున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని గద్వాల టౌన్ ఎస్సైకి ఫిర్యాదు చేశాడు. విషయంపై టౌన్ ఎస్సై కల్యాణ్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్య

మదనాపురం, జనవరి 6: జీవితంపై విరక్తి చెందిన ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో చోటుచేసుకున్నది. పోలీసులు కథనం ప్రకారం వనపర్తి జిల్లా కేంద్రంలోని బండారు నగర్ కాలనీకి చెందిన ఆనంద్‌గౌడ్ సోమవారం మండలకేంద్రంలోని మారెడ్డిపల్లి రైల్వే బ్రిడ్జి కింద ఆత్మ హత్య చేసుకున్నట్లు తెలి పారు. రెండు రోజుల కిందట అతను మృతి చెందాడని పోలీసులు తెలిపారు. భార్య అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నదని తెలిపారు. భార్య అనారోగ్యంపై తట్టుకోలేకే ఆత్మ హత్య చేసుకొని ఉండవచ్చని కుటుంబ సభ్యులు చెప్పడంతో మృతదేహాన్ని పోలీసులు కుటుంబ సభ్యులకు అప్పగించారు.

ఉరేసుకొని వివాహిత ఆత్మహత్య

పాన్‌గల్, జనవరి 6: పిల్లలు పుట్టలేదని భర్త, కుటుంబ సభ్యులు వేధించడంతో తీవ్ర మనస్థాపానికి గురై ఓ మహిళ ఆదివారం రాత్రి ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలకేంద్రంలో చోటు చేసుకున్నది. హెడ్‌కానిస్టేబుల్ చంద్రశేఖర్ కథనం ప్రకారం...మండలకేంద్రానికి చెందిన మహేశ్‌కు ఆత్మకూర్ గ్రామానికి చెందిన చంద్రకళ (32)తో పెండ్లి చేశారు. వివాహం అయి 16 ఏండ్లు అయినా పిల్లలు పుట్టలేదని ఆమె భర్త , కుటుంబ సభ్యులు తరుచుగా వేధింపులకు గురిచేసేవారని తెలిపారు. ఈ విషయంపై ఆదివారం భార్యాభర్తలు గొడవపడ్డారని, దీంతో మనస్థాపానికి గురైన చంద్రకళ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. మృతురాలి తల్లి వెంకటమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

అలంపూర్‌చౌరస్తా, జనవరి 6 : రేషన్ బియ్యాన్ని కర్నూల్ జిల్లాకు అక్రమంగా తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్న ఘటన సోమవారం చోటుచేసుకున్నది. ఏఎస్సై సుబ్బారెడ్డి కథనం మేరకు కర్నూల్ జిల్లా సింగారం గ్రామానికి చెందిన జగదీశ్ ఆటోలో అక్రమంగా రేషన్ బియ్యం వేసుకొని అలంపూర్ చౌరస్తా సమీపంలో పోతులపాడు స్టేజి శివారుల్లో వస్తుండగా పోలీసులు తనిఖీ నిర్వహించగా ఆటోలో 4 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. ఆటోను ఉండవల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించి జగదీశ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

రోడ్డు భద్రతా మాసోత్సవాల ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్, అధికారులు

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, జనవరి 6 : ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. కలెక్టరేట్ సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రమణ్యంతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణికి మొత్తం 60 అర్జీలు వచ్చాయని చెప్పారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

ప్రభుత్వ అధికారులు , సిబ్బంది, ప్రజలందరూ రోడ్డు భద్రతా నియమాలు తప్పక పాటించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి మానస ఆధ్వర్యంలో అధికారులతో రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా అందరికీ రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు జనవరి 8వ తేదీన కలెక్టరేట్ నుంచి భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ర్యాలీలో అధికారులు, యువత, ప్రజలు హెల్మెట్ ధరించి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

పోలింగ్ బూతుల్లో తుది ఓటరు జాబితా ప్రచురణ

వనపర్తి టౌన్, జనవరి 6: ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం ఎస్ఎస్ఆర్-2025లో భాగంగా అన్ని పోలింగ్ బూతుల్లో తుది ఓటరు జాబితా ప్రచురించినట్లు కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో ఓటర్లు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం ఎస్ఎస్ఆర్-2025 తుది ఓటరు జాబితా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సమావేశం నిర్వహించి సాఫ్ట్, హార్డ్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తుది జాబితా ప్రకారం వనపర్తి నియోజకవర్గంలో మొత్తం 2,75,059 ఓటర్లు ఉన్నట్లు, వారిలో మహిళా ఓటర్లు 1,38,008 కాగా, పురుషులు 1,36,047 ఓటర్లు కాగా ఇతరులు 4 ఉన్నట్లుగా తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రమణ్యం, తాసీల్దార్లు రమేశ్ రెడ్డి, కిషన్, అధికారులు, పార్టీల ప్రతినిధులు నిరంజన్, గట్టుయాదవ్, కుమారస్వామి, భరత్, రహీం పాల్గొన్నారు.

పరిశ్రమల స్థాపనకు అనుమతులు జారీ చేయాలి

వనపర్తి టౌన్, జనవరి 6: జిల్లాలో పరిశ్రమల స్థాపనకు కావాల్సిన అన్ని అనుమతులను వేగంగా జారీ చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి ఇండస్ట్రీస్ ప్రమోషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. అధికారులు పరిశ్రమల స్థాపనకు కావాల్సిన అనుమతుల గురించి సమీక్షించారు. ముందుగా జిల్లాలో 6 ఎస్సీ, 9 ఎస్టీ యూనిట్లకు ఇన్వెస్ట్‌మెంట్ సబ్సిడీ మంజూరు చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ రఘునాథ్, ఏజీఎం నాగేశ్, డీఆర్డీవో ఉమాదేవి, బీసీ సంక్షేమ అధికారి బీరం సుబ్బారెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ ఈడీ మల్లికార్జున్, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగు

వనపర్తి టౌన్, జనవరి 6 : పోలీసులు, ప్రజల మధ్య స్నేహ పూర్వక వాతావరణం ఏర్పరచడంలో క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. జిల్లా ఎస్పీ కార్యాలయం ప్రాంగణంలోని మైదానంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం జనమైత్రి పేరుతో నిర్వహిస్తున్న క్రీడా పోటీలను వారు ముఖ్య అతిథులుగా హాజరై అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి ప్రారంభించారు. కాసేపు క్రికెట్ , వాలీబాల్ ఆడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడల్లు శారీరక దృఢత్వాన్ని, మానసికోల్లాసానికి దోహదపడతాయన్నారు. సెలవులు వచ్చినప్పుడు యువత చెడు అలవాట్లకు వెళ్లకుండా క్రీడలు ఆడాలన్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీసులంటే ప్రజలు భయం వీడాలని, సాధారణ ప్రజలతో స్నేహపూర్వకంగా పోలీసులు వ్యవహరిస్తారని చెప్పారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ వీరారెడ్డి, డీఎస్పీ వెంకటేశ్వరరావు, ఉమా మహేశ్వరరావు, డీఎస్‌వో సుదీర్‌రెడ్డి, సీఐలు నరేశ్, అప్పలనాయుడు, శ్రీనివాసులు, కృష్ణ, రాంబాబు, శివకుమార్ ఉన్నారు.

పోలీస్ ప్రజావాణికి 8 ఫిర్యాదులు..

జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ ప్రజావాణికి 8 ఫిర్యాదులు అందాయని ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. ఫిర్యాదు దారులతో ఆయన స్వయంగా మాట్లాడి ఫిర్యాదులను స్వీకరించారు. అందులో 2 భూ ఫిర్యాదులు, 3 పరస్పర గొడవల ఫిర్యాదులు, 3 భార్య భర్తల ఫిర్యాదులు అందాయన్నారు.

ఆరోగ్యం కోసం ఆటలు

- జడ్జి గంటా కవితాదేవి

ధరూర్, జనవరి 6 : విద్యార్థులు జ్ఞానం కోసం చదవడం, ఆరోగ్యం కోసం ఆడటం అనే లక్షణాలు కల్గి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధికారిణి, జడ్జి గంటా కవితా దేవి అన్నారు. మండలంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో జీహెచ్ఎం ప్రతాపరెడ్డి అధ్యక్షతన, హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు సోమవారం స్టడీ మెటీరియల్ పంపిణీ నిర్వహించగా జడ్జి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె జాతీయ స్థాయి రగ్బీ పోటీలో పాఠశాల తరపున పాల్గొన్న విద్యార్థిని సన్మానించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరికీ స్వేచ్ఛ ఉందని, మనిషి ఎదగడం, నాశనమవ్వడం మన చేతుల్లోనే ఉందన్నారు. విద్యార్థులు అన్నింటిపై అవగాహన కల్గి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో రవీంద్ర బాబు, తాసీల్దార్ వెంకటేశ్వర్లు, హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ వ్యవస్థాపకుడు రత్నసింహారెడ్డి, పీడీ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, భీంరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి

- అఖిల భారత సంఘం డిమాండ్

అమరచింత, జనవరి 6 : కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన రూ.2లక్షల రుణమాఫీ, ఎకరాకు రూ.15వేల రైతు భరోసా, పంటకు మద్దతు ధర, సన్న వడ్లకు బోనస్ రూ.500 ఇస్తామన్న హామీలకు ఎటువంటి ఆంక్షలు లేకుండా అమలు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు రాజన్న డిమాండ్ చేశారు. మండలంలోని కృష్ణంపల్లి గ్రామంలో ఈనెల 9వ తేదీన నిర్వహించే ఆల్ ఇండియా రైతు డిమాండ్స్ డే సందర్భంగా రైతులు పండించిన పంటలకు మద్దుతు ధర, రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తదితర డిమాండ్లతో ముద్రించిన గోడపత్రికను రైతులతో కలిసి విడుదల చేసి మాట్లాడారు. రైతులపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే రూ.2లక్షల రుణమాఫీతోపాటు ఎకరాకు రూ.15వేల రైతు భరోసాను రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వెంకటయ్య, బాలస్వామి, కుర్మన్న, సత్యారెడ్డి, సుదర్శన్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ

బాధితులను పరామర్శిస్తున్న నిరంజన్‌రెడ్డి

పెబ్బేరు, జనవరి 6 : శ్రీరంగాపురం మండల కేంద్రానికి కురుమూర్తి కుమార్తె భార్గవి అనారోగ్యంతో ఇటీవలే మృతిచెందింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం తల్లిదండ్రులకు నిరంజన్‌రెడ్డి మనోధైర్యం కల్పించారు. కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేయాలి

గద్వాలటౌన్, జనవరి 6 : మున్సిపాలిటీలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానంలో విధులు నిర్వర్తిస్తున్న పారిశుధ్య కార్మికులు, సిబ్బందిని రెగ్యులర్ చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులతో వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారని, సమస్యలు పరిష్కరించడంలో మాత్రం శ్రద్ధ చూపడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలన్నారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందచేశారు. కార్యక్రమంలో గట్టన్న, నర్సింహ, జయమ్మ, పార్వతి, రాజేశ్ పాల్గొన్నారు.

టిప్పర్ పట్టివేత

ఎర్రవల్లి చౌరస్తా, జనవరి 6 : అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్ పట్టుబడిన ఘటన ఇటిక్యాల పీఎస్ పరిధిలో చోటు చేసుకున్నది. ఎస్సై వెంకటేశ్ కథనం మేరకు సోమవారం తెల్లవారుజామున ఇటిక్యాల పోలీసులు ఎర్రవల్లి చౌరస్తాలో వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తిమ్మాపూర్ గట్టు నుంచి ఇతర ప్రాంతాలకు మట్టి తరలిస్తున్న టిప్పర్‌ను ఇటిక్యాల పోలీసులు పట్టుకొని డ్రైవర్ రాజేశ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బాధితులకు న్యాయం చేస్తాం

పెబ్బేరు, జనవరి 6 : పెబ్బేరు పట్టణంలో రోడ్డు విస్తరణలో భాగంగా ఇండ్లు, ఇండ్ల స్థలాలు కోల్పోయిన బాధితులకు న్యాయం చేస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ అన్నారు. స్థానిక సుభాష్ చౌరస్తా నుంచి అంబేద్కర్ నగర్ వరకు గల వనపర్తికి వెళ్లే రోడ్డును వెడల్పు చేసి, మురుగు కాల్వల నిర్మాణం చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. ఈ నేపథ్యంలో కూల్చివేసిన ఇండ్లు, ఇంటి స్థలాల బాధితులకు పట్టణంలోనే విలువైన స్థలంలో ఇండ్ల పట్టాలు గానీ, పట్టణం సమీపంలోనే డబుల్ బెడ్రూం ఇండ్లను గానీ ఇచ్చేందుకు మున్సిపాలిటీ సిద్ధంగా ఉందని ఆమె వెల్లడించారు. వైస్ చైర్మన్ కర్రెస్వామి మాట్లాడుతూ బాధితులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మిగితా ఇండ్ల తొలగింపునకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కమిషనర్ గణేశ్‌బాబు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ